సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 17 మార్చి 2025 | పేజీలు 9


## ప్రశాంత వాతావరణంలో పది పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

**సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయండి**

**ఆల్ ది బెస్ట్.. జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వ్యాప్తంగా పది పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులు పరీక్షా సమయం 9:30 గంటలకు అర్ధగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని హడావిడి లేకుండా ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలని, జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పది పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని దూర ప్రాంత విద్యార్థులు వారి హాల్ టికెట్‌ను బస్సులో చూపించి ఉచితంగా ప్రయాణించి సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోగలరని తెలుపుతూ పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థిని విద్యార్థులు అందరికీ జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

**కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు చేసిన త్యాగం మరువలేనిదని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని మీటింగ్‌హాల్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగమూర్తి అని, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడని కొనియాడారు. ఆయన 1901 మార్చి 16న జన్మించి 1952 డిసెంబరు 15న అమరులయ్యారన్నారు. ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవియైన మహాపురుటషుడన్నారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబరు 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడిందన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి దేవేంద్ర రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ సాధికార అధికారిని జ్యోత్స్న, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రెవెన్యూ మాయాజాలం...

### ప్రభుత్వ భూములకు రెక్కలు

**నిన్న జాతీయ రహదారి**

**నేడు చెరువులో పట్టా అంటూ..?**

**ఇరిగేషన్ అధికారులు కుమ్మక్కు**

**పంచాయతీ అధికారులు తోడు**



**గూడూరు, మేజర్‌న్యూస్:**
అధికారులు మారినపుడల్లా రెవెన్యూ రికార్డులు తారుమారు అవుతున్నా ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. నిన్నగాక మొన్న చిల్లకూరు మండల పరిధిలోని డిఎన్ఆర్ పురం వద్ద 16వ నంబర్ జాతీయ రహదారి పక్కన నాలుగు ఎకరాల పాత రహదారి (ఎన్‌హెచ్-5) భూమి ఆక్రమణకు గురైనా నేడు జాతీయ రహదారి పక్కనే ఉన్న చెరువులో పట్టా ఉందంటూ ధృవీకరణ జారీ చేసినా ఉన్నతాధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తుండగా మండలాధికారులు చక్రం తిప్పుతున్నారు. జాతీయ రహదారి పక్కన భూ ఆక్రమణపై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదన్న విమర్శలు ఉన్నాయి. జాతీయ రహదారి పక్కనే ఉన్న ఈ భూముల ధరలు చుక్కలు నంటుతున్నాయి. ఇదే అదనుగా ఈ భూములపై కన్నేసిన అక్రమార్కులు చక్రం తిప్పి రికార్డులు సృష్టించుకుంటున్నారు. డివిజన్ పరిధిలోని చిల్లకూరు మండలంలోని పలు గ్రామాల్లో రెవెన్యూ అధికారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మొన్న చిల్లకూరు మండలం ముత్యాలపాడు పరిధిలోని సర్వే నంబర్ 437లో 4.05ఎకరాల పాత జాతీయ రహదారిని ఆక్రమించి చదును చేసినా అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులను కలసి స్థానికులు ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదన్న విమర్శలున్నాయి. తాజాగ కడివేడు రెవెన్యూ పరిధిలోని నక్కలవారి కండ్రిగలో ఆక్రమణ భూములపై కన్నేసిన ఆక్రమణదారులు పాత రికార్డులు తిరగేసి తాజాగ తారుమారు చేసినట్లు తెల్సింది. నక్కలవారి కండ్రగ రెవెన్యూలో గతంలో గూడూరుకు చెందిన సిలికా వ్యాపారి జాతీయ రహదారి పక్కనే ఆక్రమించుకుని వ్యాపార కార్యకలాపాలు చేసేవారు. దీనిపై అప్పట్లో అధికారులు విచారించి ఆ భూమి చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలోనిదిగా తేల్చి ఖాళీ చేశారు. దీనిపై న్యాయస్థానాన్ని కూడ ఆశ్రయించినా ఫలితం లేదని తెల్సింది. అప్పట్లో ఆ భూమిని ఎపిఐఐసికి కేటాయించగా వేలం కూడ నిర్వహించారు. దీనిపై కూడ సదరు వ్యాపారి న్యాయస్థానంలో రిట్ పిటిషన్ వేయగా ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో కొనుగోలు చేసినవాళ్లు తమ పనులు తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెల్సింది. అయితే ఇపుడు జాతీయ రహదారిని ఆనుకుని సదరు వ్యాపారి తనదంటూ మరొకరికి అగ్రిమెంట్ చేసి సాదాబైనమా కింద రికార్డులు తారుమారు చేసినట్లు తెలుస్తోంది. పేదలకు అప్పట్లో అసైన్‌మెంట్

మిగతా 8లో

## సర్వేలతో సతమతం... సర్వం ఒత్తిడి భరితం

**మొర పెట్టుకున్న పంచాయతీ కార్యదర్శులు**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పని ఒత్తిడి భరించ లేక పోతున్నామని, నిత్యం ఏదో ఒక సర్వే చేయాలని ప్రభుత్వం నుండి వస్తున్న ఆదేశాల మేరకు జిల్లా మండల స్థాయి అధికారులు తమపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నారని అందువల్ల మానసిక ప్రశాంతత కరువై అనేక మంది అనారోగ్యాలకు గురవుతున్నామని తమ సమస్యలు పరిష్కరించడానికి సంఘం తరపున ప్రభుత్వాన్ని తక్షణమే సంప్రదించాలని పలమనేరు నియోజక వర్గంలో పనిచేస్తున్న గ్రేడ్ 1 నుండి 5 వరకు పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు స్థానిక ఎన్జీఓ హోమ్ నందు ఏపీఎన్జీజీవో సంఘం తాలూకా అధ్యక్షుడు ఆనందబాబుకు వినతి పత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి వరకు సర్వేలు ఇతరత్రా పనులు చేస్తున్న వాలంటీర్లు తొలగించ బడ్డారు. అయితే సహజంగానే ఆ పని భారం కాస్త సచివాలయ ఉద్యోగుల పైన పడింది. ఐతే, సచివాలయంలో పని చేస్తున్న చాలా కేడర్ల ఉద్యోగులు సర్వేల నుండి వివిధ కారణాలు చూపి వారి ఉన్నతాధికారుల నుండి మినహాయింపులు పొందడంతో అదనపు పనిభారం మొత్తం పంచాయతీ కార్యదర్శులపైన పడడంతో సమస్య తీవ్రమైంది. కానీ క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను అర్థం చేసుకోకుండా చెప్పినా పరిష్కరించకుండానే జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు వీరిపైన తీవమైన ఒత్తిడి తెస్తూ మీపై చర్యలు తీసుకుంటామని బెదిరిస్తూ భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయారు. సర్వేలకు కనీస గడువు కూడా ఇవ్వక పోవడం ఒకవైపు ప్రజలు ఓటీపీ చెప్పడానికి కూడా విముఖత చూపడం వల్ల వీరు రెండు వైపులా ఛీత్కారాలు ఎదుర్కొంటున్నారు.



**వామ్మో ఇన్ని సర్వేలా..!** 1.మిస్సింగ్ సిటిజన్ సర్వే, 2.మిస్సింగ్ ఎంప్లాయీస్ సర్వే, 3.వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే 4.హౌస్‌హోల్డ్ జియో ట్యాగ్ సర్వే, 5.పి4 సర్వే, 6. డెత్ రీ వెరిఫికేషన్ సర్వే, 7.పిఎసిఎస్ సర్వే, 8.లాథర్ ఆర్టిసన్స్ సర్వే, 9.ఎన్‌పిసిఐ లింకేజ్ సర్వే, 10. 0-6 వయస్సు ఆధార్

మిగతా 2లో



## ఆనందోత్సాహాల మధ్య జల్లికట్టు

**పరుగులు తీసిన కోడె గిత్తలు**

**గిత్తలను నిలువరించే ప్రయత్నంలో యువకులు**

**జనసంద్రంగా మారిన కోమరగుంట**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఆనందోత్సాహాల మధ్య ఆదివారం వెదురుకుప్పం మండలం కొమరకుంటలో జల్లికట్టు జరిగింది. జల్లికట్టులో పాల్గొనడానికి కోడె గిత్తలను అధిక సంఖ్యలో కొమరగుంటకు రప్పించారు. గిత్తల కొమ్ములకు రంగులు పూసి

మిగతా 2లో



### రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.25 (సోమవారం)

సెహరి : 5.04 (మంగళవారం)

## నేడు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ విద్యాధరి



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేడు చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జి. విద్యాధరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఉ.9 గం.కల్లా తప్పక హాజరుకావాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.



## అద్భుతం, ఆనందదాయకం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంలో ఉన్న నగరి కరియ మాణిక్య స్వామి ఆలయంలో ఆదివారం సూర్య భగవానుని పవిత్రమైన రోజున ఉదయము6.29 నిమిషములకు స్వామి వారి విమాన గోపురము సూర్యకాంతలతో తాకటం దేదీప్యమానముగా వెలిగింది. ఒక ప్రక్కన నెలవంక కనుమరుగవునా సూర్య భగవానుడి విశేష కిరణాలు స్వామి వారి విమాన గోపురమునకు తాకటం విశేషం ఈ అద్భుతమైన దృశ్యం భక్తులకు ఆనందదాయకమైనది.

## మాజీ డిప్యూటీ సీఎంకు ఘన సత్కారం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మాజీ డిప్యూటీ సీఎం కే నారాయణస్వామికి ఘన సత్కారం



లభించింది. విదేశీ పర్యటన ముగించుకుని జర్మనీ నుంచి తిరుగు ప్రయాణం అయ్యారు. ఆదివారం డిప్యూటీ సీఎం నారాయణ స్వామి తమ స్వగృహానికి చేరుకోవడంతో వెదురు కుప్పంకు చెందిన వైసిపి నేతలు పుత్తూరు పురంధర్ రెడ్డి, బత్తల చిరంజీవి రెడ్డి, గఫూర్, మోహన్ రెడ్డి, వాసులు కలిసి సన్మానించి సత్కరించారు. విదేశీ పర్యటన లో జరిగిన సంఘటనలను మాజీ డిప్యూటీ సీఎం వైసీపీ నేతలతో పంచుకున్నారు.

## రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయండి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిధిలో రేషన్ షాపులు సరిగ్గా లేకపోవడం వల్ల నియోజకవర్గం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు రేషన్ బియ్యం అందుకునే లబ్ధిదారులకు డోర్ డెలివరీ చేయాలన్నా లక్ష్యంతో ఎండియు మొబైల్ డిస్పెనింగ్ యూనిట్ వాహనాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ ఈ వాహనం ప్రస్తుతం రాకపోవడంతో ప్రజలు చౌక బియ్యాన్ని నోచు కోక తిప్పలు పడుతున్నారు. ఇప్పటికైనా శ్రీకాళహస్తి నియోజకవర్గం రెవెన్యూ అధికారులు స్పందించి ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసే రేషన్ బియ్యం సరఫరా చేయాలని కోరుకున్నారు.

## పేదరిక నిర్మూలన పీ4 విధానంపై అభిప్రాయ సేకరణ

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం కీళపూడి గ్రామంలో రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షులు పద్మనాభరాజు ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన %ూ%4 విధానం పై అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో వికసిత భారత్ ఏ2047 జాతీయ దృక్పథానికి అనుగుణంగా స్వర్ణాంధ్రఏ2047 విజన్ మేరకు సంపన్న ఆరోగ్యవంతమైన మరియు సంతోషకరమైన గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్పన,తహాశీల్దార్ టివి సుబ్రమణ్యం,ఆర్ ఐ సుధాకర్, వీఆర్వో కృష్ణ పంచాయతీ సెక్రటరీ దుష్యంత్ రెడ్డి,ఎక్స్ సర్పంచ్ కృష్ణమరాజు సచివాలయ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.



# సర్వేలతో సతమతం... సర్వం ఒత్తిడి భరితం

(మొదటిపేజీ తరువాయి)

లేని పిల్లల సర్వే, 11.నాన్ ఏ.పి.రెసిడెంట్స్ సర్వే, 12.గ్రామ ఆస్తుల సర్వే, 13. గ్రామ ప్రొఫైల్ సర్వే,14.జనరల్ ఈ కేవైసీ (ఫ్యామిలీ ఈ కేవైసీ) 15. పి జి ఆర్ ఎస్ పౌరుల ఫీడ్ బ్యాక్ సర్వే, ఇలాంటి సర్వేలతో నిత్యం సతమవుతున్నమని మొర పెట్టు కున్నారు. ఇవికాక దైనందిన విధులైన త్రాగునీరు పారిశుద్ధ్యం, వీధి దీపాలు పన్ను వసూళ్లు సమావేశాల నిర్వహణ హాజరు తదితర అనేక విధులు పంచాయతీ కార్యదర్శులు నిర్వహించాల్సి ఉంది.సమస్యను జిల్లా ఎన్జీఓ సంఘం ద్వారా రాష్ట్ర నాయకత్వానికి తెలియజేసి తద్వారా ప్రభుత్వానికి నివేదించటానికి తప్పక కృషి చేస్తామని సమావేశంలో పాల్గొన్న ఎన్జీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్ తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఈ సమస్య పై సమీక్ష జరపాలని తగు పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ రావ్, మోహనరాం ప్రసాద్, హరి, సురేష్, మహబూబ్ బాషా, రెడ్డి ప్రకాష్ రెడ్డి, వెంకటరమణ, రాకేష్, బిందు, పలమనేరు, గంగవరం, పెద్ద పంజాని, వి.కోట, బైరెడ్డిపల్లి మండలాల నుండి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య జల్లికట్టు

(మొదటిపేజీ తరువాయి)



కోడిగిత్తలను అందంగా అలంకరించారు. వాటి కొమ్ములకు అందమైన వివిధ ఆకృతులతో కూడిన చెక్క బొమ్మలను కట్టారు. బహుమతులను ప్రకటించారు. అల్లే ను ఏర్పాటు చేసి అల్లే నుండి కోడెగిత్తలను జనం పైకి వదిలారు. గిత్తలను నిలువురించి బహుమతులను అందుకోవాలని యువకులు విశ్వ ప్రయత్నాలు చేశారు. కొన్ని కోడెగిత్తలు యువకుల చేతికి చిక్కకుండా పరుగులు తీసాయి. మరికొన్ని యువకులు చేతికి చిక్కి బిక్కుమన్నాయి. బహుమతులను చేజిక్కించుకున్న యువకులు కేరింతలు కొడుతూ వెనుదిరిగారు. జల్లికట్టు సందర్భంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుశాల టిఫిన్అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జల్లికట్టు కారణంగా కొమరకుంటకు వేలాదిమంది తరలి రావడంతో ఆ గ్రామం జనసంద్రంగా తయారైంది.



# అంజిమేడులో స్వచ్ఛంద కార్యక్రమం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:**

ఏర్పేడు మండలం అంజిమేడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో గ్రామ సచివాలయంలో పాల్గొని పర్యావరణానికి ప్లాస్టిక్ వల్ల కలిగే ముప్పును ప్రజలకు వివరించి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించమని సూచించడం జరిగింది. అనంతరం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొడుగు శ్రీనివాసులు. కాయం గంగిరెడ్డి. సచివాలయ సిబ్బంది. చెవిరెడ్డి గోపాల రెడ్డి, అంజిమేడు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పది పరీక్షలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు : సీఐ మురళీకృష్ణ

**తడ, మేజర్‌న్యూస్:**

సూళ్లూరుపేట, తడలో సోమవారం నుండి జరగనున్న పదవ తరగతి వ్రాత పరీక్షా కేంద్రాల వద్ద పూర్తి స్థాయిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని సూళ్లూరుపేట సిఐ పి.మురళీ కృష్ణ తెలిపారు. సూళ్లూరుపేటలో 6 సెంటర్లు, తడలో 2 సెంటర్లులో ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎగ్జామ్స్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐలతో మొబైల్ పార్టీస్ ను ఏర్పాటు చేశామని ఎక్కడైనా ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే 100/112 కు సమాచారం ఇస్తే వేంటనే చర్యలు తీసుకుంటామన్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బంది, విద్యార్థుల వద్ద నుండి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా తనిఖీలు నిర్వహిస్తాము. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు మూసి వేయిస్తున్నాము. పరీక్ష పూర్తయ్యేవరకు అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సిఐ తెలిపారు. ఈ ఎగ్జామ్స్ జరిగిన అన్ని రోజులు 144 సెక్షన్ అమలులో ఉంటుంది అని కూడా తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద పాటించవలసిన నియమ నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలని, మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భయపడకుండా ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థినులు పరీక్ష రాయగలరని ఆశిస్తున్నామని సిఐ పి మురళీకృష్ణ తెలిపారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువరానిది

**గూడూరు, మేజర్‌న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ కేంద్రం ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంఎల్ఏ పాశిం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు నిరవధిక నిరాహార దీక్ష చేసి సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సోమిశెట్టి చెంచురామయ్య, బిల్లు చెంచురామయ్య, ఇజ్రాయేల్ కుమార్ పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధాన్యం నిల్వకు అందుబాటులో గోదాములు

**గూడూరు, మేజర్‌న్యూస్:** రైతు సోదరులు ధాన్యం నిల్వ చేసుకునే అవాకశం కల్పిస్తున్నట్లు పిఎసిఎస్ సిఇఓ రామానాయుడు తెలిపారు. ఆదివారం ఒక ప్రకటనలో పిఎసిఎస్ నందు అంకులపాటూరు గ్రామంలో నిర్మించిన బహుళార్థక గోడౌన్‌లో రైతులు వరి ధాన్యము నిల్వ చేసుకొనుటకు అందుబాటులో ఉందన్నారు. ధాన్యము నిల్వ చేసుకోదలచిన రైతులు ఆ గోదాము వినియోగించు కోవలసినదిగా రైతలకు తెలిపారు. గోదాములో ధాన్యం నిల్వకు 75 కేజీ బస్తాకు నెలకు పది రూపాయల చొప్పున చెల్లించవలసి ఉంటుంది అవసరమైన పిఎసిఎస్ కార్యాలయము నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది ఎస్సై నాగేశ్వర రావు కథనం మేరకు మదనపల్లి ఎన్వీఆర్ లేఅవుట్‌కు చెందిన ఉపాధ్యాయుడు వెంకట రమణ చౌడేపల్లికి తన సమీప బంధువు గృహ ప్రవేశానికి వచ్చి తిరిగి వెలుగుతుండగా బోయ కొండ మదనపల్లి ప్రధాన రహదారిలో పక్షిరాజు పురం రెండవ ఘాటు వద్ద తాను ప్రయాణిస్తున్న టూవీలర్ అదుపుతప్పి కిందికి పడిపోయింది. ఈ ప్రమాదంలో అతనికి గాయాలు కావడంతో 108 సేవల ద్వారా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వెంకటరమణ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.



## వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

**పెళ్లకూరు. మేజర్‌న్యూస్:** పెళ్లకూరు ఎస్సి కాలనీలో దాసరి వెంకటేశ్వర్లు అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన కోగిలి మణి రాడ్డుతో పాల్పడిన ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ దాడిలో వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. భాదితుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.



## జాతీయ తెలుగుభాష మాధురీ పురస్కారాలు విజయవంతం

### అందరినీ ఆకట్టుకున్న జానపద పద్యగానం

**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సియుఓ డా. యు. వి.రత్నం, అంతర్జాతీయ పోగ్రామ్ కన్వీనర్ డా. ధనాశి ఉషారాణి నిర్వహణలో ఆదివారం తిరుపతి యూత్ హస్టల్‌లో తెలుగు భాష పరిరక్షణ పై జరిగిన జానపద పద్య గానము అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో 100 మంది కవులు రచయితలు అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి, వివిధ ప్రాంతాలు నుండి హాజరయ్యారు. ముఖ్య అతిధిలుగా షిటిమ్ ఆఫీసర్ సుమతీ, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిగ్రీ కళాశాల హెచ్ఓడి కృష్ణవేణి, కథ రచయిత పేరూరు బాలసుబ్రహ్మణ్యం, తెలుగు మహిళ అధ్యక్షురాలు హేమావతి, పలువురిని తెలుగు మాధురీ పురస్కారంతో ధనాశి ఉషారాణి జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. జానపద కళాకారులు రెడ్డిప్రసాద్ రెడ్డెప్ప, రాజశేఖర్,ధనాసి ఉషారాణి తెలుగు భాష విశిష్టత పై జానపదము వినిపించడం తో తెలుగు బాష మాధుర్యం సభలో నిండుగా ఉత్తేజంగా నిలిచింది అనంతరం సంస్థ సియుఓ డా యు.వి రత్నంకి జాతీయ సహస్రప్రజ్ఞా నిధి పురస్కారమును సిటీమ్ ఆఫీసర్ సుమతి, ధనాశి ఉషారాణి ఘనంగా కిర్తి గురించి ప్రస్తావించారు. ధనాశి ఉషారాణిని తెలుగు మాధురీ పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, రచయితలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జాతర గోడ పత్రికలు ఎమ్మెల్యే విడుదల

**గూడూరు, మేజర్‌న్యూస్:** పోలేరమ్మ జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఎంఎల్ఏ క్యాంపు కార్యాయలంలో పోలేరమ్మ జాతర కరపత్రికలను విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పట్లు చేయాలని పేర్కొన్నారు. జాతరలో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఓ నవీన్ కుమార్, తెలుగుదేశం నాయకులు దశరధ రామిరెడ్డి, సారంగం రమేష్‌బాబు, పాపరెడ్డి పురుషోత్తమ్ రెడ్డి, దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ట్రేడ్ లైసెన్స్ బకాయిలపై ఫోన్ కాల్స్.. ఆన్‌లైన్ పేమెంట్ చేయాలంటూ ఒత్తిడి

### మోసపూరిత ఫోన్ కాల్స్ నమ్మవద్దు మున్సిపల్ అధికారులు ట్రేడ్ లైసెన్స్ బకాయిలు కోసం ఎవరూ ఫోన్ చేయరు నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** మీ దుకాణానికి సంబంధించి ట్రేడ్ లైసెన్స్ బకాయిలు పెండింగ్‌లో ఉంది. ఈ నెంబర్‌కు ఆన్‌లైన్లో పేమెంట్ చేయాలంటూ మున్సిపల్ అధికారుల పేరుతో కొంతమంది మోసానికి పాల్పడుతున్న వైనం నగరపాలక అధికారులు దృష్టికి వచ్చింది. ఈ విషయంలో ట్రేడ్ లైసెన్స్ దారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ట్రేడ్ లైసెన్స్ బకాయిల కోసం నగర పాలక కార్యాలయం నుండి ఎవరు ఫోన్‌చేయరు. ఆన్‌లైన్లో పేమెంట్ చేయమని అడగరని ఈ విషయాన్ని లైసెన్స్‌దారులు గుర్తుపెట్టుకోవాలని కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ చెప్పారు. నగర పాలక పరిధిలోని ట్రేడ్ లైసెన్స్ దారులకు 9080329172, 7670906441 నెంబర్ల నుంచి ఫోన్ చేసి ట్రేడ్‌లైసెన్స్ బకాయిలను ఈ నెంబర్లకు పేమెంట్ చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నెంబర్లను ఇప్పటికే పోలీసు అధికారులకు ఇవ్వడం జరిగిందని, ఇలాంటి ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ట్రేడ్ లైసెన్స్ బకాయిలను వార్డు సచివాలయాల్లో, వార్డు పర్యావరణ పారిశుధ్య కార్యదర్శుల వద్ద, సానిటరీ ఇన్స్పెక్టర్ల వద్ద తగిన రసీదులతో చెల్లించవచ్చని, నగరపాలక కార్యాలయంలోని పురసేవ కేంద్రంలో చెల్లించవచ్చన్నారు. అంతేగాని ఫోన్ చేసి బకాయిలు చెల్లించమంటే స్పందించవద్దని, సదరు నెంబర్లను పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మోసపూరిత ఫోన్ కాల్స్‌పై అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.



## చెన్నూరులో గ్రామ దర్శన కార్యక్రమం

**గూడూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరు దేవాంగ సంగం ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా దేవాంగ సంఘం గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించింది. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు డా. మన్నెం సతీష్ కుమార్ మాట్లాడుతూ దేవాంగులు అందరు ఐక్యతతో వుండాలని మరియు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. దేవాంగుల్లో బాగా చదివే పేద విద్యార్థులకి మరియు అనారోగ్య పరిస్థితిలో వున్న వారికి ఆర్థిక సాయం అందజేస్తామని ఆయన సూచించారు. సంఘం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రధాన కార్యదర్శి పాముజుల శంకరయ్య కోశాధికారి కొండా మాదవయ్య ఉపాధ్యక్షులు కటికాల శేషు కర్ణ చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులు మధిర బాలయ్య కొండా శేఖర్ చెన్నూరు దేవాంగ సంఘం అధ్యక్షులు జాగాబత్తిన శ్రీనివాసులు హరికృష్ణ సునీల్ చంద్ర రమేష్ రాఘవ రమణయ్య బాలగురవయ్య తదితరులు పాల్గొన్నారు.



# 18 నుండి అన్నమాచార్య ఉత్సవాలు ప్రారంభం

### త్యాగరాజ కమిటీ నిర్వాహకులు కంచి రఘురాం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఈనెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఐదు రోజులపాటు స్థానిక త్యాగరాజ మండపం నందు తిరుపతి త్యాగరాజ స్వామి కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రోధి నామ సంవత్సర అన్నమాచార్య ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు త్యాగరాజ కమిటీ నిర్వాహకులు కంచి రఘురాం తెలిపారు.ఆదివారం స్థానిక ప్రెస్క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను కమిటీ నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కేవలం అన్నమాచార్య కీర్తనలు మాత్రమే ఆలపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం 18వ తేదీ మంగళవారం నుండి 22వ తేదీ శనివారం వరకు సాయంత్రం 4 నుండి 9.15 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఇందులో 18వ తేదీ సాయంత్రం ఉజైన్ గణేష్ నాదస్వరం, 19వ తేదీ కుమారి కోనేరు లక్ష్మీరాజ్యం కే.బాలాజీ బృందంచే గాత్రం, 20వ తేదీ సాయి శివ శ్రావణ్ గాత్రం, సంగీత్ కుమార్ రెడ్డి వయోలిన్, కృష్ణవంశీ మృదంగం, 21వ తేదీ ఎస్.సి శ్రీదేవి వారి బృందంచే గాత్రం, 22వ తేదీ శనివారం సాకే అన్నపూర్ణ వారి బృందంచే గాత్రం ఉంటుందని ఆయన వివరించారు.





## శివయ్య సేవలో హైకోర్టు జడ్జి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జ్ వై లక్ష్మణరావు కుటుంబ సభ్యులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం ప్రోటోకాల్ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసున్నాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి 12 అడిషనల్ డిస్టిక్ జడ్జి శ్రీనివాస్ నాయక్. సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి దేవస్థానం ఏపీఆర్వోలు సుబ్రమణ్య యాదవ్, రవి ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కాణిపాకంలో నేడు సంకట హర గణపతి వ్రతం

**- ఆలయ ఈవో పెంచల కిషోర్**



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల నేడు (సోమవారం) అత్యంత వైభవంగా ఉదయం. 10 నుంచి 11 గంటల వరకు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు రెండు బ్యాచ్ లుగా స్వామి వారి ఆస్థాన మండపంలో నిర్వహించే సంకటహర గణపతి వ్రతంలో పలువురు భక్తులు పూజలు చేసి ముక్కు బడులు తీర్చు కోవాలని ,ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ విజ్ఞప్తి చేశారు. అలాగే సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు బంగారు రథోత్సవం, వంటి కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని ఈ పూజలు నిర్వహించు కోవాలని వారు తెలిపారు. ఒక్కటికెట్ రూ.50లు ఒక్కటికెట్ కు ఒకరు అనుమతిస్తామని వారు స్పష్టంచేశారు. సంకటహర చతుర్థి ప్రతి నెల పూర్ణమి తరువాత వచ్చే చవితి రోజున భక్తులు సౌకర్యార్థం సంకట హర గణపతి వ్రతం నిర్వహించడం అనువాయితిగా మారింది. అందులో 1.సంకట అనగా కష్టములు, 2.హర అనగా నసింప చేయునది,3. చతుర్థి అనగా,4 వ తిథి విఘ్నములకు అధిపతి అయిన గణపతికి ప్రీతీకారమైన తిధి కావున పర్వదినాన్ని పురష్కరించుకొని విద్య, ఉద్యోగం, వ్యాపారం,వివాహం,ఆరోగ్యం తదితర విషయాలలో కల్గునటువంటి ఒడిదుడుకులను అధికమించటకు ఈసంకట హర గణపతి చతుర్థి వ్రతము ను పురాణంలో మహర్షులు తెలియజేసి యున్నారు. అటువంటి ఈవ్రతమును వినాయక డే స్వయంగా వెలిసిన కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ది వినాయక స్వామి వారి సన్నిధిలో చేసుకొంటే విద్యార్థులకు విద్య, ధనార్థులకు ధనము, పుత్రార్థులకు పుత్రులు,మోక్షాదులకు మోక్షము,వ్యాపారిస్టులకు వ్యాపారము, ఉద్యోగ సమస్య ఉద్యోగం వంటి రెట్టింపు ఫలితములు కల్గును.కాబట్టి యావన్మాది భక్తాదులందురూ కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ది వినాయక స్వామివారి సన్ని ధిలో నిర్వహించే సంకట హర చతుర్థి పర్వదిన్నాన్ని పురష్కరించుకొని సంకట హర గణపతి వ్రతం పూజా కార్యక్రమంలో పలువు భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఈవో కె.పెంచలకిషోర్ కోరారు.

## పదవ తరగతి పరీక్షలు నిర్వహణకు సర్వం సిద్ధం

**- జిల్లా విద్యా శాఖ అధికారి కెవిఎన్. కుమార్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చాలా పకడ్బందీగా చేపట్టడం జరిగిందని జిల్లా విద్యా శాఖ అధికారి కెవిఎన్. కుమార్ పేర్కొన్నారు. ఈనెల మార్చి 17 నుండి ఏప్రిల్ ఒకటి వరకు ఎస్ఎస్ సి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణ చేపట్టడం జరుగుతుందని, మొత్తం 28656 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు, అందులో రెగ్యులర్ విద్యార్థులు 27,003 మంది, ప్రైవేట్ (వన్-ఫెయిల్డ్) విద్యార్థులు 634 మంది. వీరితో పాటు ఓపెన్ స్కూల్‌కు చెందిన 1,019 మంది విద్యార్థులు కూడా పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్ష ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతుందని ఓపెన్ స్కూల్ పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

పరీక్షా కేంద్రాల విభజన మొత్తం పరీక్షా కేంద్రాలు ఎ- 164, ఎ క్యాటగిరి సెంటర్ - 89 బి క్యాటగిరి సెంటర్ - 55, సి క్యాటగిరి సెంటర్ - 20 పరీక్షా నిర్వహణ ఏర్పాట్లు 164 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 164 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, 20 మంది సి సెంటర్ కస్టోడియన్స్, 1,574 మంది



ఇన్విజిలేటర్లు నియమించారు. 10 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 30 సెట్టింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేసి, రోజుకు 40 కేంద్రాల్లో పర్యవేక్షణ చేపట్టనున్నారు. విద్యుత్ సమస్యలు రాకుండా విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకున్నారు. ప్రతి కేంద్రంలో తాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఆదేశాల మేరకు ప్రతి సెంటర్లో ఏర్పాటు చేశారు. హెల్ప్ డెస్క్ నంబర్: 7569787131 (పరీక్షలకు సంబంధించిన ఏవైనా సమస్యల కోసం విద్యార్థులు/తల్లిదండ్రులు సంప్రదించవచ్చు).

**కఠిన నిబంధనలు**

ప్రతి పరీక్షా కేంద్రాన్ని "నో సెల్‌ఫోన్ జోన్" గా ప్రకటించారు చీఫ్ సూపరింటెండెంట్ తప్ప ఎవరికీ సెల్‌ఫోన్ అనుమతి లేదు. సబ్జెక్ట్ రోజున ఆ సబ్జెక్ట్ టీచర్లు పరీక్షా కేంద్రంలో డ్యూటీ చేయరు. కాపీయింగ్ నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోనున్నారు. పరీక్షలు సజావుగా, నిష్పక్షపాతంగా, ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె.వి.ఎన్. కుమార్ తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల హాల్ టికెట్‌ను బస్సు పాస్‌గా పరిగణించి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోంది. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవడం మంచిది, అప్పుడు ఒత్తిడిలేకుండా ప్రశాంతంగా పరీక్ష రాయవచ్చు. అందరికీ ఆల్ ది బెస్ట్! అని కె వి ఎన్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



## గణనాధుని సేవలో ఏపీ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వ రసిద్ధి వినాయక స్వామి వారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కృష్ణ తేజ కుటుంబ సమేతంగా ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఈవో కె పెంచలకిషోర్, ఎఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితుల చే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఈవో కె పెంచల కిషోర్ చేతులు మీదగా మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు,అందజేశారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్, ఐరాల మండల తహశీల్దార్ కె మహేష్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కుసుమకుమారి, కాణిపాకం సర్పంచ్ శాంతీ సాగర్ రెడ్డి, ఆలయ ఎఈఓ రవీంద్ర బాబు, ఆలయ సూపర్ డెంట్ వాసు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఐరాల మండల ఎం పి డిఓ ధనలక్ష్మి, టెంపుల్ ఇన్ స్పెక్టర్. బాలాజీ నాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10 పరీక్షలు రాసే విద్యార్థులు అందరికీ ఆల్ ది బెస్ట్

**- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**
**- పరీక్షలు చక్కగా రాయాలి**
**- ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోండి**



**పిచ్చాటూరు మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గంలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు అందరికీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆల్ ది బెస్ట్' చెప్పారు.రేపు అనగా సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పరీక్ష కేంద్రానికి వెళ్లే విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో తమ హాల్ టికెట్ ను చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చని ఆయన వెల్లడించారు. విద్యార్థులు ఏడాది పాటు చదివిన విషయాలను పరీక్షల్లో చక్కగా రాయాలని, ప్రతి ఒక్క విద్యార్థి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే ఆదిమూలం కాంక్షించారు.పేదరికాన్ని రూపుమాపే ఏకైక ఆయుధం చదువు ఒక్కటే అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సత్యవేడు నియోజకవర్గం లో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు అందరికీ ఎమ్మెల్యే మరొక్కసారి శుభాకాంక్షలు తెలిపారు.

## పొట్టి శ్రీరాములు నివాళులర్పించిన అదనపు ఎస్పీ కె. రవిమనోహరాఆచారి

**- తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం పొట్టి శ్రీరాములు త్యాగం అనితర సాధ్యం**
**- రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ కె. రవిమనోహరాఆచారి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి, యుగపురుషుడు. ఆంధ్రులకు ప్రత్యేక భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం అహింస హరిజనోద్ధరణ అనే ఆశయాలకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని రాష్ట్ర పండుగగా జరుపు కోవడం మన అదృష్టం అన్నారు. ఆంధ్ర జాతి కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం, సేవలను ఈ రోజు స్మరించు కోవడం చాలా సంతోషంగా ఉందని, అమరజీవి 1901 మార్చి 16వ తేదీన మద్రాసు, జార్జ్ టౌన్ నందు గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించాడు. వారి పూర్వీకులది ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని కనిగిరి ప్రాంతంలోని పడమటిపల్లె గ్రామం నుండి వలస వెళ్లి మద్రాసు లో స్థిరపడ్డారన్నారు. పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహం ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించాడు. తర్వాత మళ్లీ 1941-1942 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలు శిక్ష అనుభవించాడు. జీవితం చివరి దశలో నెల్లూరులో ఉంటూ హరిజనోద్ధరణకు కృషి చేశాడు. దీని గురించిన నినాదాలను అట్టలకు రాసి మెడకు వేలాడేసు కుని ప్రచారం చేసేవాడు. కాళ్లకు చెప్పులు తలకు గొడుగు లేకుండా మండుటెండల్లో తిరుగుతూ ప్రచారం చేసే ఆయన్ను ప్రజలు పిచ్చి వాడనేవారు. ఆ పిచ్చివాడే ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణత్యాగానికి పూనుకొని అమరజీవి అయ్యాడు అని అన్నారు. ఈ మహనీయుని జ్ఞాపకార్థం రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించింది. నెల్లూరు జిల్లా పేరును 2008లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మార్చారు. అమరజీవి పొట్టి శ్రీరాములు గౌరవార్థం తపాల శాఖ వారు 2000 మార్చి 16న ఒక ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేశారని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగాన్ని, సేవలను స్మరించున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు వెంకటరమణారెడ్డి వెల్ఫేర్, రమణ ఆర్ఎస్ఐలు ఎస్‌టిఎఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహణ

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహణ చేశారు. ఈకార్డెన్ అండ్ సెర్చ్ లో భాగంగా 137 వాహనములు తనిఖీ చేయగా అందులో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 34 వాహనాలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది జరిగింది. శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితుల పై ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీలు చేసామని స్థానికులతో సమాజంలో జరిగే నేరాలపై, సైబర్ క్రైమ్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు వాటి పర్యవసానాలు, నూతన చట్టాలు, రహదారి భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, హెల్మెట్



ధరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వెస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరానగర్ నందు 58 వాహనములు తనిఖీ చేసి 30 ద్విచ్రవాహనాలు సీజ్ చేయడం జరిగింది. శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీఎం పల్లి నందు 32 వాహనాలను తనిఖీ చేసి, రికార్డ్స్ లేని 4 వాహనంలను సీజ్ చేయడం జరిగింది. పుత్తూరు పోలీస్ స్టేషన్ లోని ముద్దు కృష్ణపురం నందు 32 వాహనాలు తనిఖీ చేయడమైనది. అన్నింటికీ రికార్డ్స్ కలిగి ఉన్నవి. నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని దొడ్డిమెట్ట ఎస్టీ కాలనీ నందు 15 ద్విచ్రవాహనాలు తనిఖీలు చేయగా అన్నింటికీ పత్రాలు సరిగా ఉన్నాయి. అనంతరం స్థానికులతో సమావేశమై స్థానిక సమస్యల గురించి తెలుసుకున్నారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 80999 99977 కు లేదా డైల్ 100 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో పుత్తూరు కె. సురేందర్ నాయుడు సీఐ, ఓబయ్య ఎస్ఐ, వెంకటేశ్వర్లు సీఐ శ్రీకాళహస్తి రూరల్, సునీల్ కుమార్ నాగలాపురం ఎస్సై మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## పదవ తరగతి రాత పరీక్ష కేంద్రాల వద్ద
# పూర్తి స్థాయిలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

**– జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**
**– జిల్లావ్యాప్తంగా 164 సెంటర్లు లో 28, 656 విద్యార్థులు ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థిని, విద్యార్థులు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేటి (సోమవారం) నుంచి జరగ బోవు పదవ తరగతి పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 10 మొబైల్ పార్టీస్ ను ఏర్పాటు చేశామని డీఈఓ ఆఫీస్ లో కూడా వైర్లెస్ సెట్ ను ఏర్పాటు చేసి అక్కడ పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు చేపట్టామని జిల్లాలో ఎక్కడైనా ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇస్తే వేంటనే చర్యలు తీసుకుంటామన్నారు జిల్లా ఎస్పీ , పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదు. నిర్లక్ష్యం వహించిన సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ వ్రాత పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తును, కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయడం జరిగిందని అన్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బంది, విద్యార్థుల వద్ద నుండి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా తనిఖీలు నిర్వహిస్తున్నాము. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు మూసి వేయిస్తున్నాము. పరీక్ష పూర్తయ్యేవరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పాటించవలసిన నియమ నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలని, మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అసలే వేసవికాలం కావడంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రాల వద్ద మంచినీటిని ఎర్పాటుకు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని భయపడకుండా ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థినులు పరీక్ష రాయగలరని ఆశిస్తున్నాం.

# మహిళా సాధికారతే ధ్యేయంగా రాస్ సేవలు : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ సేవా సమితి (రాస్) మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో తిరుపతి అర్బన్ ప్రాంతం లోని కచ్చప్పి ఆడిటోరియంలో మహిళా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుమారు 1500 మంది మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్న కార్యక్రమంలో సామూహిక సీమంతం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంబరాన్ని తాకేలా నిర్వహిస్తున్న రాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తో పాటు.రాస్ గత 45 సంఎలు గా నిర్వహిస్తున్న సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళల కోసం ప్రత్యేకం గా చట్టాలు తీసుకొచ్చి అన్ని రంగాలలోనూ సమాన అవకాశాలు కల్పించారు. మహిళలు నేడు అంతర్జాతీయ స్థాయిలో తమ కీర్తిని చాటుతున్నారు.



ఇలానే ప్రతి ఒక్కరూ కూడా అన్ని రంగాలలోనూ అద్భుతంగా రాణించాలని. ఈ సందర్భంగా అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి తిరుపతి సుగుణమ్మ మాట్లాడుతూ రాస్ సంస్థ మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుంది. మహిళలకు ఆర్థిక పరంగా అండగా ఉంటూ మహిళా సాధికారత సాధించే దిశగా రాస్ పనిచేస్తుంది. వికలాంగులు ,వృద్ధులు,వారందరికీ కూడా సేవలు అందించ డానికి రాస్ ముందుకు వచ్చిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. మహిళ వలనే కుటుంబంలో ఆరోగ్యం, దేశ అభివృద్ధి ఆధారపడి ఉంది. ప్రభుత్వం తరఫున మహిళలకు అన్ని విధాల గాను పథకాలను అమలు పరచి మహిళల అభివృద్ధికి కృషి చేస్తుంది. రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం మాట్లాడుతూ రాస్ సేవలను 6 గ్రామాలలో ప్రారంభించి నేడు 6 రాష్ట్రాలలో సేవలను అందిస్తోంది. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని టైలరింగ్, బ్యూటీ



షిన్, కోర్సు లు నేర్పించి వాళ్ళని అద్భుతంగా తయారు చేస్తున్నాం. రాస్ తరఫున 12 ఓల్డ్ ఏజ్ హోమ్స్ నడిపిస్తున్నాం. స్పెషల్ స్కూల్స్, డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ద్వారా రైతులకు సేవలందిస్తూ వస్తున్నాం. కుటుంబంలో ఆడ మగా అనే తేడా లేకుండా పిల్లల్ని పెంచాలని తెలిపారు. వయోవృద్ధులకు చేతి కర్రలు, దుప్పట్లు, వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు,మూడు చక్రాల సైకిల్, టైలరింగ్ శిక్షణ ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డిప్యూటీ మేయర్ మునికృష్ణ, కెనరాబ్యాంక్ నాగరాజరావు, తిరుపతి కార్పొ రేటర్స్, రాస్ జాయింట్ సెక్రటరీ మమత,రాస్ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతి చిరస్మరణీయం

**– పొట్టి శ్రీరాములు విగ్రహ స్థాపన కమిటీ ఉపాధ్యక్షులు కట్టమంచి బాలకృష్ణారెడ్డి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర స్థాపన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగనిరతి చిరస్మరణీయమని పొట్టి శ్రీరాములు విగ్రహ స్థాపన కమిటీ ఉపాధ్యక్షులు కట్టమంచి బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక గంగినేనిచెరువు మున్సిపల్ పార్కులో పొట్టి శ్రీరాములు 104వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత పార్కులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహ స్థాపన కమిటీ ఉపాధ్యక్షులు కట్టమంచి బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి సావినీర్ ఆవిష్కరణ మహోత్సవసభను నిర్వహించారు. పొట్టి శ్రీరాములు ఇటు రాష్ట్రానికి, ఆటు దేశానికి లిఅందించిన సేవలు విశిష్టమైనవన్నారు. ముఖ్యంగా ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మార్పణ చేయడం చిరస్మరణీయమని, భవిష్యత్ తరాలకు ఆయన మార్గదర్శకమన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి త్యాగాలు భవిష్యత్తు తరాలు గుర్తించుకోవాలని సూచించారు. అనంతరం గంగినేని చెరువు మున్సిపల్ పార్కులో పొట్టి శ్రీరాములు విగ్రహ స్థాపనకు విరాళాలు అందించిన దాతల ఫోటోలతో, పొట్టి శ్రీరాములు సంక్షిప్త చరిత్రతో కమిటీ ద్వారా ముద్రించిన సావనర్ ను ఆవిష్కరించారు. అదే క్రమంలో విగ్రహ కమిటీ ద్వారా కార్యక్రమానికి హాజరైన అతిథులను, విరాళ దాతలను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు ప్రముఖ రచయిత, కుప్పం రెడ్డమ్మ సాహితి సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ రామలక్ష్మి, అతిథి చిత్తూరు మున్సిపల్ మాజీ చైర్మన్ చెంగల్రాయ నాయుడు, రచయితలు యంఆర్ అరుణకుమారి, పార్థసారథి నాయుడు, వెంకటేష్ గుప్తా పొట్టి శ్రీరాములు సేవలను కీర్తించారు. వేదికలో చిత్తూరు నగరానికి చెందిన ప్రముఖులు శివశంకరన్, నాగరత్నం నాయుడు, అమర్నాథ్, శ్రీహరి, ఓవిసి రమేష్, బాబు, సహదేవ నాయుడు, పాడిరమేష్ బాబు, గోవర్ధన్ బాబి, లక్ష్మణ్, ద్వారకనాథ్, శ్రీధర్ రెడ్డి, రాధ, పలువురు, రచయితలు, కవులు కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు, సమాజ సేవకులు తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ తెలుగుభాష మాధురీ పురస్కారాలు విజయవంతం

**– అందరినీ ఆకట్టుకున్న జానపద పద్యగానం**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సియుఓ డా. యు.వి.రత్నం, అంతర్జాతీయ ప్రోగ్రామ్ కన్వీనర్ డా. ధనాశి ఉషారాణి నిర్వహణలో ఆదివారం తిరుపతి యూత్ హాస్టల్ లో తెలుగు భాష పరిరక్షణ పై జరిగిన జానపద పద్య గానము అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో 100 మంది కవులు రచయితలు అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి, వివిధ ప్రాంతాలు నుండి హాజరయ్యారు. ముఖ్య అతిధిలుగా షిటిమ్ ఆఫీసర్ సుమతీ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిగ్రీ కళాశాల హెచ్ ఓ డి కృష్ణవేణి, కథ రచయిత పేరూరు బాలసుబ్రహ్మణ్యం, తెలుగు మహిళ అధ్యక్షురాలు హేమావతి, పలువురిని తెలుగు మాధురీ పురస్కారంతో ధనాశి ఉషారాణి జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. జానపద కళాకారులు రెడ్డిప్రసాద్ రెడ్డెప్ప, రాజశేఖర్,ధనాసి ఉషారాణి తెలుగు భాష విశిష్టత పై జానపదము వినిపించడం తో తెలుగు బాష మాధుర్యం సభలో నిండుగా ఉత్తేజంగా నిలిచింది. అనంతరం సంస్థ సి. యు.ఓ డా యు. వి రత్నంకి జాతీయ సహస్రప్రజ్ఞా నిధి పురస్కారమును సిటీమ్ ఆఫీసర్ సుమతి, ధనాశి ఉషారాణి ఘనంగా కిర్తి గురింవి ప్రస్తావించారు. ధనాశి ఉషారాణి ని తెలుగు మాధురీ పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, రచయితలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు 10వ తరగతి పరీక్షలు ప్రారంభం




**తడ, మేజర్‌న్యూస్:** మండలంలో నేడు మార్చి 17 నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరుగునున్న నేపథ్యంలో తడ మండలంలో ప్రభుత్వ బాలికల, బాలుర పాఠశాలల్లో మొత్తం 314 మంది విద్యార్థులు పరీక్షలు రాయిపోతు న్నట్లు, ఈపరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యా హ్నం 12:30 వరకు జరుగునున్నట్లు,తడ మండలం లో రెండు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్న ట్లు అందుకుగాను ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇద్దరు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, 17 మంది ఇన్విజిలేటర్లను నియమించి పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు విద్యుత్ సమస్య రాకుండా విద్యుత్ శాఖ, ఆరోగ్యశాఖ ఏఎన్ఎం లను నియమించి ప్రతీ పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటుచేసి పరీక్షలు సజావుగా, నిస్పాక్షపాతంగా ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహిస్తామని మండల విద్యాశాఖ అధికారి కె మల్లికార్జున రావు తెలిపారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవడం మంచిదని అప్పుడు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్ష రాయవచ్చని ఆయన అన్నారు.

## సీఎం సహాయ నిధి కింద చెక్కు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్



కార్వేటినగరం మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు నియోజక వర్గం శాసన సభ్యులు డాక్టర్ వి.ఎం .థామస్ ధన్యవాదాలు తెలుపుతూ ఒక ముస్లిం మైనారిటీ కార్యకర్త, కార్వేటినగరం గ్రామ పంచాయతీ పాతసంత వీధిలో కాపురం ఉన్న కోడూరు మొహమ్మద్ ఫైరోజ్ అయిన నేను వృత్తి రీత్యా పంచర్ షాప్ పెట్టుకుని జీవనం కొనసాగిస్తా ఉన్నాను రోడ్డు ప్రమాదంలో నాకు ఎడమ కాలు పాదం పూర్తిగా దెబ్బతిని వెల్లూరు సి.ఎం.సి.హాస్పిటల్ నందు చికిత్స పొంది ఆపరేషన్ చేసారు దాదాపు 4 లక్షల రూపాయలు ఖర్చు అయింది విషయం తెలిసిన మా మైనారిటీ నాయకుడు షేక్.సందాని ఎం.ఎల్.ఏ.థామస్‌కి చెప్పి నన్ను పరామర్శించి ఆర్థిక సహాయం చేసి భరోసా ఇచ్చారు నా పైన ప్రత్యేక దృష్టి పెట్టి సి.ఎం.రిలీఫ్ ఫండ్ కింద 2,70,000 రూపాయలు చెక్ ద్వారా అందించారు. ఆర్థిక సహాయ అందించిన వారికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుంచి పది పరీక్షలు ప్రారంభం




**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమై ఏప్రిల్ ఒకటవ తేదీ వరకు జరగనున్నాయి. పదవ తరగతి పరీక్షలు ఉదయం9-30 నుంచి మధ్యాహ్నం 12-45 గంటల వరకు జరగనున్నాయి. జిల్లాలో21248 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో 11005 మంది బాలురు, 10243 మంది బాలికలు ఉన్నారు. పరీక్షల కోసం జిల్లా వ్యాప్తంగా 118 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 11 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలుగా గుర్తించి కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణకు 118 మంది చీఫ్ సూపర్డెంట్లు, 118 డిపార్ట్మెంట్ అధికారులను, వీన్ని 1197 మంది ఇన్విజిలేటర్లు ను నియమించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలపరిచే విధంగా చర్యలు చేపట్టారు.

## తిరుపతి ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రూపేష్



**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:** తిరుపతి ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రూపేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో తిరుపతి ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు కన్వీనర్ బొడుగు మునిరాజా యాదవ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా భాషా, కోశాధి కారిగా మల్లికార్జున్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలకు కన్వీనర్ గా బొడుగు మునిరాజా యాదవ్ వ్యవహరించారు.సుమారు 500 మంది తిరుపతిలోని ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన రూపేష్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మనమంతా ఐక్యంగా ఉంటే ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కోవచ్చునని, ఏ ఒకరికి సమస్య వచ్చినా తనదిగా భావించి సమస్య పరిష్కరించేందుకు దృష్టి సారిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో ట్రావెల్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు, కేశినేని ట్రావెల్స్ సుబ్రమణ్యం, ఎంఎంఆర్ ట్రావెల్స్ ముని చంద్ర, గరుడ ట్రావెల్స్ రాము, జగన్, ట్రావెల్స్ మురళిలతో పాటు పలువురు ట్రావెల్స్ నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

## మూడు అక్రమ ఇసుక లారీలు సీజ్

**గుడిపాల, మేజర్‌న్యూస్:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న3 లారీలను సీజ్ చేసినట్లు గుడిపాల



ఎస్సై రామ్మోహన్ తెలిపారు. ఎస్సై వివరాలు మేరకు ఆదివారం పల్లూర్ వద్ద ఎస్సై రామ్మోహన్ తన సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా నెల్లూరు నుండి తమిళనాడుకు వెళ్తున్న 3 ఇసుక లారీను అక్రమ సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సోమవారం గుడిపాల తహసిల్దార్‌కి మూడు లారీలను అప్పగిస్తునట్లు ఎస్సై తెలిపారు.

# నేటి నుంచి పది పరీక్షలు.. పరీక్షలకు సర్వం సిద్ధం

**- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** నేటి నుంచి పది పరీక్షలు ప్రారంభం అవుతున్నట్లు ఎంఈఓ లు ఇందిరా, శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. మండలంలోని 8 పాఠశాలలకు గాను రొంపిచెర్ల లోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. 269 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని అన్నారు. అందులో రొంపిచెర్ల బాలికల ఉన్నత పాఠశాలలో 61 మంది, బాలుర ఉన్నత పాఠశాలలో 54 మంది, ఆదర్శ పాఠశాలలో 49 మంది, కేజీబీవీ పాఠశాలలో40 మంది, ఉర్దూ ఉన్నత పాఠశాలలో 10 మంది, పెద్దమల్లెల ఉన్నత పాఠశాలలో 15 మంది, గానుగచింత ఉన్నత పాఠశాలలో 21 మంది, బొమ్మయ్య గారి పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 25 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఉండేందుకు 144 సెక్షన్ అమలులో ఉందని అన్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్ లను తీసుకురాకూడదని సూచించారు.






## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం రామ త్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు 126 వ జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం తిరుపతి రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యదర్శి కనుమరులపూడి సురేష్ పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి నాయుడుపేట పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి నాగరాజు. నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, మెంటా కృష్ణారావు కిరణ్,మధు,చంద్రశేఖర్, నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీ వాసవీ యువజన సమైక్య కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయుడుపేట పట్టణంలోని మేరీ వృద్ధాశ్రమంలో తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్, నాగరాజు పలువురు సభ్యులు నిత్యవసర వస్తువులు అందజేశారు.

## పేద ముస్లిం కుటుంబానికి ఆర్థిక సహాయం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:**



తిరుపతి ఎల్బీనగర్‌లో నివాసం ఉంటున్న ఒక నిరుపేద ముస్లిం కుటుంబం, ఒకప్పుడు బాగా బతికిన కుటుంబం, కానీ విధి వక్రించి ఇప్పుడు తినడానికి కూడా తిండి దొరకని పరిస్థితి, ఆ కుటుంబ పెద్ద అయినా చోటా సాహెబ్ 10 సంవత్సరాల క్రితం ఆరోగ్యం బాగాలేక మరణించారు. కుటుంబ యజమాని భార్య నూర్జ హాన్, గత ఎనిమిది నెలలుగా కాలు విరిగి మంచానికి పరిమితం అయ్యారు. ఆమెకు చెవులు కూడా వినిపించవు. వారికి ఒక అబ్బాయి ఉన్నాడు, ఆ అబ్బాయి సంపాదన కూడా అంతంత మాత్రమే కూలి పని చేసుకుంటూ బతుకుతున్నాడు. వాళ్ల యొక్క పరిస్థితిని, అక్కడ ఉంటున్నటువంటి కొంతమంది ఎస్వి యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అయినటువంటి కోట గారం మురళీకి తెలిపారు. మురళి వాళ్ల ఆర్థిక పరిస్థితిని గీతా గోవిందం సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ దామోదరం తెలిపారు. ట్రస్ట్ చైర్మన్, ట్రస్టు సభ్యులను వారి ఇంటికి పంపించి వారి పరిస్థితిని పరిశీలించిన తర్వాత ఆ కుటుంబానికి ఒక నెలకు సరిపడే నిత్యవసర సరుకులను (26 కేజీ రైస్ బ్యాగ్, కంది పప్పు, ఉద్దిపప్పు, చనగిం జలు, పసుపు, కారం,ధనియాల పొడి, గోధుమ పిండి, నూనె) ఇవ్వాలని నిర్ణయించారు వీటితో పాటు మంచానికి పరిమితమైన ఆ మహిళకు ఒక నెలకు సరిపడే డైపర్స్ అందించారు. ఈ కార్యక్రమంలో గీతా గోవిందం ట్రస్ట్ సభ్యులు బాల గురప్ప, ప్రొఫెసర్ వరదరాజులు కాకులూరు గుణ శేఖర్, ఉమాపతి , డాక్టర్ గోపాలకృష్ణ, ఉమాదేవి బిజినెస్ మ్యాన్ వెంకటరమణ పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**



శ్రీకాళహస్తి నియోజకవర్గం 10వ తరగతి విద్యార్థులు సోమవారం నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు గ్రామీణ ప్రాంతాలు విద్యార్థులకు అవసరమైతే మీరు టైం కొద్ది, సహకరించండి. ఎవరైనా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరీక్ష సెంటర్ కి వెళ్లాలంటే పెద్ద మనసుతో విద్యార్థులను సంతోషంగా సెంటర్ వద్ద దించండి. పదివ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఈ పబ్లిక్ పరీక్షలు చాలా కష్టం అనుకుంటారు. చాలా ఈజీగా పరీక్షలు ఉంటాయి. కానీ మెదడుకు సాలీడ్ గా పదును పెడితే చాలా సులువు పరీక్షలకు వెళ్లే విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయండి. ఉన్నత ఫలితాలు సాధించండి. టిసి బత్తయ్య తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పదవ తరగతి సెంటర్‌కు పరీక్షా కేంద్రానికి 30 నిమిషాలు ముందే చేరుకోవాలి. పరీక్షా కేంద్రానికి వెళ్లిన రెండు నిమిషాలు ప్రశాంత మైండ్ కేటాయించండి. మొదటి 5 నిముషాలు ప్రశాంతంగా ప్రతీ ప్రశ్నను క్షుణ్ణంగా చదివి ఒక నిర్ధారణకు వచ్చి సమాధానాలు మొదలు పెట్టండి. ఈ పరీక్షలను ఎక్కువ టెంక్షన్ తీసుకోకుండా ఇవి కూడా పరీక్షలే కదా అన్న ఆలోచనతొ మైండ్ సెట్ ఉండాలి. రెండు పెన్నులు అదనంగా తీసుకెళ్లండి జెల్ పెన్నులు వాడకూడదు. కష్టమైన సబ్జెక్ట్ లను బట్టీ పట్టకుండా గుర్తు ఉండేలా చదవండి. ముఖ్యంగా చిట్టాలు, చూచి రాతలకు దూరంగా ఉండాలి. విద్యార్థులందరూ గుర్తుంచుకోండి ఈ పరీక్షలు జీవితంలో చాలా ముక్యం. కానీ జీవితం కన్న కాదు, సలహాలు. సూచనలు పాటించండి. మీ అందరు ఉత్తీర్ణత పొందేలా గర్వంగా పరీక్షలు రాయాలని కోరారు.

## ఘనంగా ప్రారంభమైన ఆర్‌ఆర్ రైస్ ఇండస్ట్రీ



**తడ, మేజర్ న్యూస్:** వ్యాపార రంగంలోగాని, నలుగురికి సహాయం చేసే విధానంలో గాని, తనదైన శైలిలో ముందుకు దూసుకు వెళుతున్నారు ఆ దేవుని దయ, కృప వలన వ్యాపారంలో అభివృద్ధి చెందుతూ అంచల అంచలగా ఎదుగుతున్నారు ఆయనే తిరుపతి జిల్లా తడ మండలం మాంబట్టు గ్రామానికి చెందిన వేనాటి రాజారెడ్డి. ఆదంపతులకు ఒక కుమారుడు ఆయనే వేనాటి వాసు రెడ్డి. ఈదంపతులు కాదలూరు పంచాయతీ కట్టవ గ్రామంలో నూతనంగా ఆర్‌ఆర్ రైస్ ఇండస్ట్రీస్ (రైస్ మిల్లు) ను ఆదివారం అంగ రంగ వైభవంగా ప్రారంభించారు. వేనాటి రాజారెడ్డి కుటుంబ సభ్యులతో వేద పండితుల మంత్రోచారణ తో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో, స్నేహితుల సమక్షంలో రైస్ మిల్లును ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వేనాటి రామచంద్రారెడ్డి, వేనాటి సతీష్ రెడ్డి, వేనాటి సురేష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, తెదేపా తడ మండల అధ్యక్షులు కామిరెడ్డి మురళి రెడ్డి, సూళ్లూరుపేట మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, తిరుమూరు సుధాకర్ రెడ్డి, కామిరెడ్డి రమణారెడ్డి ఎన్‌ఆర్ఐ , వేనాటి జనార్ధన్ రెడ్డి, కామిరెడ్డి పాండురంగారెడ్డి, వేనాటి బాలి రెడ్డి, కాదులూరు మాజీ సర్పంచ్ వేలూరు చంద్రయ్య, సూళ్లూరుపేట, తడ ముఖ్య నాయకులు, రాజారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.



## 23న పైనేని మునెమ్మ స్మారక పురస్కారాల ప్రదానం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఈనెల 23వ తేదీ ఆదివారం శ్రీరంగరాజపురం మండలం ఆరిమాకులపల్లి గ్రామంలోని తెలుగు తల్లి కళాప్రాంగణంలో శ్రీమతి పైనేని మునెమ్మ స్మారక పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులుపైనేని పి.తులసీ నాథం నాయుడు తెలిపారు. ఇదివరకే ప్రకటించిన విధంగా కథల పోటీలలో గెలుపొందిన వివిధ రాష్ట్రాలకు చెందిన వారికి నగదు పురస్కారాలు అందించడంతోపాటు ఘనంగా సత్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వశ్రీ సాహితీ సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ దామోదర్ నాయుడు, శతావధాని ఆముదాల మురళి, డాక్టర్ శ్రీమన్నారాయణ, ఆత్మీయ అతిథులుగా జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, ఆనందబాబు, జె.టి.డి. ధనంజయ తదితరులు పాల్గొంటారన్నారు. తెలుగు భాష, సాహిత్య అభిమానులు అందరూ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ డిప్యూటీ సీఎంను కలిసిన వైసీపీ శ్రేణులు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మాజీ ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామిని మండలం లోని వైసీపీ శ్రేణులు కలిసి సన్మానించారు. జర్మనీ దేశం నుండి ఆదివారం ఉదయం పుత్తూరు లోని తమ స్వగృహానికి మాజీ డిప్యూటీ సీఎం చేరుకున్నారు. దీంతో వైసీపీ శ్రేణులు ఆయనను కలిసి ఘనంగా సన్మానించి సత్కరించారు. బాగోగులను గురించి అడిగి తెలుసుకున్నారు.

## సందీప సారంగంకు డాక్టరేట్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ విభాగం పరిశోధన విద్యార్థిని సందీప సారంగం కు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ఆ యూనివర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య జీవన జ్యోతి తెలిపారు. ఈమె ఆ విభాగం ఆచార్యురాలు డాక్టర్ జె కాత్యాయని పర్యవేక్షణలో "ఎ స్టడీ ఆన్ నేచర్ అఫ్ ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఎమాంగ్ ఎస్‌హెచ్‌జీస్‌ఇన్ ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. అందుకు ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ఆచార్య జీవనజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.

## రేపటి నుండి పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం



**పిచ్చాటూరు మేజర్‌న్యూస్:** రేపటి నుండి అనగా మార్చ్ 17 వ తేదీ నుంచి మార్చ్ 31 వ తేదీ వరకు పదో తరగతి పరీక్షల నిర్వహణకు పిచ్చాటూరు స్థానిక జడ్పీ హైస్కూల్ నందు రెండు కేంద్రాలుగా విభజించి A కేంద్రంలో 171 మంది మరియు B కేంద్రంలో 141 మంది మొత్తం 312 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్లు ఎంఈఓ తెలిపారు.ప్రతి విద్యార్థికి ఒక డస్క్ కేటాయించడం జరిగిందని అలా 312 మందికి డెస్కు కేటాయించామని మరియు విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని విద్యార్థులు పరీక్ష సమయానికి 9 గంటలకి హాజరువగలరని పరీక్షలు ఉదయం 9:30 నుండి 12:45 వరకు జరుగుతుందన్నారు మాస్ కాపీలు లేకుండా పరీక్షలు నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు.

## మండలంలో పది పరీక్షలకు సర్వం సిద్ధం



**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** పదో తరగతి పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్నాయని మండల విద్యాశాఖ అధికారి మించల శంకరయ్య అన్నారు.ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని పెళ్లకూరు ప్రాథమిక పాఠశాల నందు ఒక్క సెంటర్ లో మాత్రమే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించను న్నట్లు వారు తెలిపారు.ఈ పరీక్ష కేంద్రం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెలబల్లి, పాలచురు, పెళ్లకూరు విద్యార్థులు మాత్రమే ఇందులో పరీక్షలు రాయనున్నట్లు వారు పేర్కొన్నారు. మూడు పాఠశాల లో మొత్తం 71 వ మంది పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రానునున్నట్లు వారు తెలిపారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పరీక్షల కేంద్రానికి ఒక అరగంట ముందుగానే చేరుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టామని వారు పేర్కొన్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌లు తీసుకొని రావాలని వారు తెలియచేసారు. మాస్ కాపీయింగ్ కు తావులేకుండా జాగ్రత్తలు తీసుకునమన్నారు. విద్యార్థులు ఎవరైనా మాస్ కాపీయింగ్ ను ప్రోత్సహించిన వారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ఎగ్జామ్స్ రాయాలని వారు పిలుపునిచ్చారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని వారు తెలిపారు.

## 50శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు పంపిణీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** 2024-25- రైతులకు కావలసిన అర్హతలు గత ఐదు(5) సంవత్సరాల్లో సబ్సిడీ ద్వారా వ్యవసాయ పని ముట్లు తీసుకోని వారు. సాగు చేసే నిజమైన రైతులు, పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి, వారు సాగు చేసిన పంటను పంట యాప్ నందు నమోదు చేసుకున్న రైతులు అర్హులు. కుటుంబానికి ఒకరు మాత్రమే అర్హులు. ఒక రైతుకు , ఒక పనిముట్టు మాత్రమే ఇవ్వగలరు. ట్రాక్టర్ తో లాగే పనిముట్లు(నాగేళ్ళు, రోటోవేటర్,విత్తన గొర్రు మొదలగునవి) కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులు, వారి యొక్క ట్రాక్టర్ ఆర్ సి సమర్పించవలెను. ఎస్సీ/ఎస్టీ రైతులు , కుల ధ్రువీకరణ పత్రం, తహశీల్దార్ వారి సంతకం ఉన్న వాటిని సమర్పించవలెను. చిన్న/సన్నకారు రైతులు (5 ఎకరాలు లోపు) వారు మాత్రమే అర్హులు. వ్యవసాయ శాఖ అధికారిని హేమలత తెలిపారు.

### మూర్తి రాజు వీధికి మండల పరిషత్ నిధులతో అభివృద్ధి పనులు

**కార్వేటినపురం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ మూర్తి రాజు వీధికి మండల పరిషత్ ఐదు లక్షలతో అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీపీ లతా బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మూర్తి రాజు వీధిలో సిమెంట్ రోడ్ నిర్మాణం మురికి కాలువల నిర్మాణం సంబంధించి నిధులు మంజరైందని దీనికి సంబంధించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆమె అధికారులు సూచించారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరులోని పొట్టి శ్రీరాములు బజారు వీధి, వాసవి సర్కిల్ నందు, పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆంధ్ర రాష్ట్ర సాధనలో ఆయన జీవిత త్యాగాన్ని గురించి వక్తలు వివరించారు.రాచమడుగు సత్య ప్రకాష్, ఎల్లంపల్లి నరేంద్రబాబు మాట్లాడుతూ... పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర పితామహుడని.మార్చి 16,1901 నఅప్పటి నెల్లూరు పడమటి పల్లిలో వైశ్య కులంలో మహాలక్ష్మమ్మ, గురవయ్య దంపతులకు జన్మించారని.( ఇప్పటి తమిళనాడులోని మద్రాస్ లో ఈ పడమటి పల్లి కలిసి )ఉందని తెలియజేశారు.అమరజీవి అంటే, మరణించిన తర్వాత కూడా జీవించి ఉండేవాడు అని అర్థం అంటే ఆయన చేసిన గొప్ప కార్యాల వల్ల కావచ్చు, మరే ఇతర లోకకళ్యాణార్థం చేసిన పనులు కావచ్చు.చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయే వ్యక్తిని అమరజీవి అంటారని తెలియజేశారు.భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉద్యమంలో తమిళనాడు నుండి ఆంధ్రప్రదేశ్ సపరేట్ స్టేట్ కావాలని ఎన్నో ఉద్యమాలు నడిచాయని శానిటరీ ఇంజనీర్ గా పనిచేస్తున్న శ్రీరాములు ఉద్యోగాన్ని వదులుకొని, ఆంధ్రరాష్ట్ర సాధనలో తన ప్రాణాలను అర్పించి రాష్ట్రాన్ని సాధించారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఒక రోజు లేదా రెండు రోజులు భోజనం చేయకుంటే మన పరిస్థితి ఏంటి? అటువంటిది ఏకంగా 56 రోజులు ఆహారం లేకుండా, బక్క చిక్కి చివరకు తన ప్రాణాల బలిదానంతో రాష్ట్ర సాధనకు కారకుడైన పొట్టి శ్రీరాములు అమరజీవి అని, ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రజా సమస్యలపై పోరాడుదాం.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరుద్దాం

**- ప్రభుత్వ వైఫల్యాలను బహిరంగంగా ఎండ గడదాం..**

**- ఆర్సీపురం మండల పార్టీ నేతలతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** జగనన్న నాయకత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో పటిష్ట పరచాలని, ప్రతిపక్షంలో వున్నపుడు ప్రతి ఒక్కరు నాయకునిగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్న నిజాన్ని పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాలని చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. రామచంద్రాపురం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డితో పాటు అదే మండలానికి చెందిన సుమారు వంద మంది పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు అందరూ మర్యాద పూర్వకంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని తుమ్మల గుంటలోని ఆయన ఇంటి వద్ద ఆదివారం కలిశారు. మండల పార్టీకి నూతన అధ్యక్షులుగా నియమితులైన ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డిని మోహిత్ రెడ్డి శాలువతో సత్కరించి పార్టీ పురోభివృద్ధికి కష్ట పడాలని ఆకాంక్షించారు. ప్రతి కార్యకర్తలకు అందు బాటులో ఉండి కష్టంలో వారికి వెన్నుదన్నుగా నిలబడాలన్నారు. ప్రతిపక్షంలో వున్నపుడు పార్టీ కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, ఆమేరకు ఎవ్వరికి ఏ సమస్య వచ్చినా తాను ముందుంటానని భరోసా కల్పించారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింతగా పటిష్ట పరచడానికి కష్టపడాలని, పంచాయతీల్లో బాధ్యతతో పనిచేసే వారికి పదవులను అప్పగించాలన్నారు. అనంతరం నూతన పార్టీ అధ్యక్షుడు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలసి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు భాను కుమార్ రెడ్డి, దేవరాజు రెడ్డి, శంకర్ రెడ్డి, బాబు రెడ్డి,అనుపల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన్ యాదవ్, చినబాబు, శశి రాయల్, హరినాథ్ రెడ్డి, ఇరగం రెడ్డి, ఎంపీటీసీ రాజేష్, మనీ రెడ్డి, సంజీవరెడ్డి, హేమ శేఖర్ రెడ్డి, చిరంజీవి నాయుడు, సాంబయ్య రాయల్, లోకనాథం, వెంకటేష్, నరేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టణంలో మురికి కాలవలు శుభ్రం చేసి చెత్త తొలగించండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో అత్యధిక రెవెన్యూ కలిగిన ప్రాంతంగా దినదినాభివృద్ధి చెందుతున్న శ్రీకాళహస్తి పట్టణం దక్షిణ కైలాస్ నగర్ లో చెత్త నిర్వహణ దయనీ యంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య విమర్శించారు. ఈ ప్రాంతం నుంచి అత్యధిక పన్నులను వసూళ్లు చేసుకుంటున్న మున్సిపల్ అధికారులు ఆ స్థాయిలో మౌలిక వసతులను మెరుగుపరచడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. శ్రీకాళహస్తి పట్టణం దక్షిణ కైలాస నగర్‌లో ఆదివారం సిపిఎం 4వ రోజు ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్డీకే నగర్ వాసులు ఈ సందర్భంగా తమ గోడును సీపీఎం నేతల ఎదుట వెల్లబోసుకున్నారు. ఎస్డీకే నగర్లో ఉన్న ఏ ఒక్క వీధిలో కూడా సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించిన పాపాన పోలేదని పుల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ వర్షాలు వస్తే ఈ ప్రాంతం ముంపునకు గురవుతోందని వాపోయారు. కనీసం చెత్తను తీసే చిత్తశుద్ధి కూడా మున్సిపల్ అధికారులకు లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఎస్డికె నగర్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు. సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, వెంకటేష్, కుమార్, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని తెలుగు తల్లి వృద్ధాశ్రమం నందు ఆదివారంఅమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్డు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కృష్ణ మూర్తి, క్లబ్ అధ్యక్షులు అమరావతి రామ్ కుమార్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వం విశ్వకర్మ కార్పెంటర్లను ఆదుకోవాలి

**- చిత్తూరు విశ్వకర్మ కార్పెంటర్ల సంఘం అధ్యక్షుడు గురునాథం వినతి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చాలీ చాలని ఆదాయాలతో అభివృద్ధికి నోచుకోని విశ్వకర్మ కార్పెంటర్లను ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని చిత్తూరు విశ్వకర్మ కార్పెంటర్ల సంఘం అధ్యక్షులు ఆర్ గురునాథం కోరారు. ఈ మేరకు ఆదివారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో చిత్తూరు విశ్వకర్మ కార్పెంటర్ల సంఘ సమావేశం ఆ సంఘం ప్రధాన కార్యదర్శి జి జయకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గురునాథం మాట్లాడుతూ...ప్రస్తుతం రెడీమేడ్ ఫర్నిచర్ పెద్ద ఎత్తున రంగప్రవేశం చేయడంతో తమలాంటి కార్పెంటర్లకు పని లేకుండా పోతోందన్నారు. దీన్ని నివారించేందుకు ప్రభుత్వం అన్ని రకాల కృషి చేయాలన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి జయకుమార్ మాట్లాడుతూ... చిత్తూరు నగరంలో చేతి వృత్తినే నమ్ముకున్న ప్రతి కార్పెంటర్ ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పొట్టకూటి కోసం కుటుంబ సభ్యులతో కలిసి తమిళనాడు, కర్ణాటక లాంటి సరిహద్దు రాష్ట్రాలకు వలస పోవాల్సి వస్తోందన్నారు. దీనిని నివారించాలంటే ప్రభుత్వం తమకు అన్ని రకాల సహాయ, సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా ఉచితంగా పనిముట్లు పంపిణీ, సబ్సిడీపై యంత్రాల కొనుగోలుకు ఆర్థిక సహాయం, తమ కార్పెంటర్ దుకాణాలకు విద్యుత్ చార్జీల్లో రాయితీ ఇవ్వడంతో పాటు కార్పెంటర్లందరికీ ఒకే చోట ఇళ్ల స్థలాలను కేటాయించి కార్పెంటర్ కాలనీ ఏర్పాటు, విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక రుణాలను మంజూరు చేయడం తదితర పథకాలను అమలు చేయాలని కోరారు. కాగా ఈ సమావేశంలో సంఘం కోశాధికారి ఎం షణ్ముగం, ఉపాధ్యక్షులు పుణ్యకోటి, విజయ్ ఆచారి, కార్యదర్శి సంజీవి, కార్యవర్గ సభ్యులు ఆనందన్, కార్తవరాయన్, బాబు, సెల్వకుమార్, కుమరేషన్, చిన్న, బాలాజీ, నాగరాజఆచారి, గోపి, తేజ, కామేశ్వర్ఆచారితో పాటు పెద్ద ఎత్తున విశ్వకర్మ కార్పెంటర్లు పాల్గొన్నారు.



## డయల్ యువర్ కమిషనర్,...
# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో మార్చి 17వ తేది సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదేవిధంగా అర్జీలు, పిర్యాదులు ఇచ్చే వారి కోసం ఉదయం 10:30 నుండి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.



# రెవెన్యూ మాయాజాలం... ప్రభుత్వ భూములకు రెక్కలు

(మొదటిపేజీ తరువాయి)



కమిటీ ద్వార పంపిణీ చేయాలని తలచిన సమయంలో నక్కలవారికండ్రిగ పరిధిలోని సర్వే నంబర్లు 3, 4, 5, 10-1, 2, 3, 11-2, 2, 3, 14-1, 2 15, 16-1, 2, 17, 18-2, 19-1, 23-1లలో 64.28 ఎకరాలు ప్రభుత్వ భూములుగా నిర్ధారిస్తూ అప్పటి కలెక్టర్ 2007లోనే ఉత్తర్వులు ఇచ్చారు. అయితే తాజాగ సర్వే నంబర్ 4లో సబ్ డివిజన్ జరిగినట్లు రికార్డులు సృష్టించినట్లు తెల్సింది. దీనిపై కూడ 2012లో అప్పటి తహసిల్దార్ ఈ సర్వే నంబర్‌లో ఎటువంటి సబ్ డివిజిన్ జరగలేదంటూ నిర్ధారించి ఉండడం విశేషం. అయితే తాజాగ ఈ సర్వే నంబర్‌లో సాదా బైనమా కింద నమోదు చేసిన భూమిలో ఉన్న తుమ్మ చెట్లు నరికేందుకు అనుమతి ఇవ్వడంతో మరోసారి భూ కుంభకోణం వెలుగు చూసింది. గతంలో ముత్యాలపాడు చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలోకి వస్తుందని నిర్ధారించి అటవీశాఖ ద్వార తుమ్మ చెట్లను వేలం వేసినట్లు సమాచారం. అయితే ఈ సారి సర్వే నంబర్ 4బిలో 1.40 ఎకరాలకు పట్టా ఉందంటూ ఎలబై ఎకరాల్లో తుమ్మ చెట్లు నరికేందుకు రెవెన్యూ అధికారులు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. తుమ్మ చెట్లు నరికించడంలో పంచాతీ అధికారులు కూడ అక్రమార్కులతో కుమ్మక్కు అయినట్లు ఆరోపణలు వస్తున్నాయి. నక్కలవారికండ్రిగలో ఉన్న పాత ఖాతా నంబర్ 33తోనే అక్రమంగా నమోదు చేసి రిజిస్ట్రేషన్ కూడ చేసినట్లు తెల్పి అందులోని చెట్లు నరికేందుకు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. గతంలో చెరువు పరిధిలో ఉందంటూ అభ్యంతరం చెప్పిన ఇరిగేషన్ అధికారులు వారితో కుమ్మక్కై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. జాతీయ రహదారి పక్కనే ఉన్న ఈ భూముఎల విలువ కోట్ల రూపాయలలో ఉంటుందంటే అతిశయోక్తి కాదు. చెరువు ఎఫటిఎల్ పరిధిలో యధ్చేగా అక్రమణలు జరుగుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎపిఐఐసి కేటాయించిన భూమి కూడ ఎఫ్‌టిఎల్ పరిధిలోనే ఉందని ఇరిగేషన్ అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ భూముల తారుమారులో రెవెన్యూ అధికారులు మారినపుడల్లా తప్పు... ఒప్పు... అయి పోతున్నట్లు ప్రజా సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. నక్కలవారికండ్రిగలో అప్పట్లో అసైన్‌మెంట్‌కు నిర్ణయించిన భూములను కాపాడి పేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు., నియోజకవర్గ పరిధిలోని రెవెన్యూలో జరుగుతన్న అవకతవకలపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవల్సి ఉంది.

# 10వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యేల శుభాకాంక్షలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సోమవారం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్యే 10 వతరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భయాన్ని విడిచిపెట్టి ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. అలాగే, వారి కృషి మంచి ఫలితాలను అందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతా వరణంలో పరీక్షలు రాయేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక ప్రయోజనకరమైన కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. విద్యా ర్థులు ఉన్నత చదువులు కొనసాగించి భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలను పొందేందుకు మంత్రి నారా లోకేష్ అనేక కంపెనీలను రాష్ట్రానికి తీసుకు రావడానికి కృషి చేస్తున్నారు. ఇది విద్యా ర్థుల భవిష్యత్తుకు తోడ్పడే ఒక గొప్ప అడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. అనుకూలమైన వాతావరణంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆకాంక్షిస్తూ, మరికొన్ని రోజులు కృషి చేసి గొప్ప ఫలితాలను సాధించాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి విద్యార్థులకు మళ్లీ శుభాకాంక్షలు తెలియజేశారు.




**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**
పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు అందరికీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అందరూ చక్కగా పరీక్షలు రాయాలని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తు న్నానన్నారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ఎటువంటి ఒత్తిడికి గురికావద్దని, ఇన్నాళ్లు మీరు చదివిన కష్టం ఫలితాల రూపంలో వచ్చే పరీక్ష సమయం ఇదన్నారు. ప్రశాంతంగా ఉండండి. సమయాన్ని సద్వి నియోగం చేసుకొని సకాలంలో పరీక్ష పూర్తి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక ప్రయో జనకరమైన కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు.



**నగరి, మేజర్‌న్యూస్:**
పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు తెలిపిన నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ఆయన మాట్లాడుతూ అందరూ చక్కగా పరీక్షలు రాయాలని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోండి. ఎటువంటి ఒత్తిడికి గురికావద్దు. ఇన్నాళ్లు మీరు చదివిన కష్టం ఫలితాల రూపంలో వచ్చే పరీక్ష సమయం ఇది. ప్రశాంతంగా ఉండండి. సమయాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో పరీక్ష పూర్తి చేయండి. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచినీరు, సౌ క ర్యా లు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.



# రామకృష్ణ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

**భౌతికకాయానికి నివాళులర్పించిన షాజహాన్ బాష, చల్లా బాబు**

**నిందితుల కోసం నాలుగు టీంలు గాలిస్తున్నాయి: డీఎస్పీ**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చంద్రమాకులపల్లి పంచాయతీ కృష్ణాపురంలో వైసిపి నాయకుడి దాడుల్లో తెలుగుదేశం సీనియర్ నాయకుడు రామకృష్ణ శనివారం మృతి చెందాడు పోస్టుమార్టం అనంతరం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియలకు మదనపల్లి టిడిపి ఎమ్మెల్యే షాజహాన్ బాష, పుంగనూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి హాజరై భౌతిక కాయానికి నివాళులర్పించికుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసయాదవ్, హెూంమంత్రి వనగపూడి అనిత జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కేసు విషయమై డీఎస్పీ ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ శనివారం జరిగిన రామకృష్ణ మర్డర్ కేస్ కోసం ముద్దాయిలు ను వెతకడానికి నాలుగు స్పెషల్ టీములను పంపడం జరిగింది. ముద్దాయిల కోసం అన్ని రకాలుగా గాలిస్తున్నాము వారిని తొందరలోనే పట్టుకుంటాం వాళ్ల కేస్ ఫైల్ అయ్యేంతవరకు అండర్ ట్రైల్ లోపెట్టి లైవ్‌లో ఫైల్ పంపించి వారి కేసును కమిషనర్ వరకు పంపుతామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చామన్నారు .





జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా పట్టం కార్తిక్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం తాను చదువుకుంటున్న రోజుల నుండే రాజకీయాలు మీద ఆసక్తితో తాను ఇన్స్పిరేషన్ గా తీసుకున్న బియ్యపు మధుసూదన్ రెడ్డితో కలిసి ఎన్నో ప్రజా సమస్యలు పోరాటాల్లో పాల్గొన్నారు. అంచలంచలుగా ఎదుగుతూ నేడు బియ్యపు మధుసూదన్ రెడ్డి అనుచరుడిగా ఆయన ఆశీర్వాదాలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలను చేపట్టాడు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా నియమితులైన పట్టం కార్తీక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా బియ్యపు మధుసూదన్ రెడ్డకి సాలువ కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పట్టం కార్తీక్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో విద్యార్థి విభాగం అధ్యక్ష పదవిని ఇచ్చిన బియ్యపు మధుసూదన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.

## నియోజకవర్గం వలంటీర్స్ వైసిపి విభాగం అధ్యక్షుడిగా రంగినేని చెంచయ్య నాయుడు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి మండలం మన్నవరం గ్రామ పంచాయతీకీ చెందిన రంగనేని చెంచయ్య నాయుడును శ్రీకాళహస్తి నియోజకవర్గ వాలంటీర్స్ వైసిపి విభాగం అధ్యక్షులుగా నియమితులయ్యారు, నాకు ఈ అవకాశం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజలతో మమేకమై రాబోయే 2029 ఎలక్షన్లు ఇక్కడ శాసన సభ్యులుగా బియ్యపు మధుసూదన్ రెడ్డి అని, అక్కడ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## వినోద్ కుమార్ మృతదేహానికి నివాళులర్పించిన జనసేన నాయకులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక శివాలయం వీధి చెందిన భవన కార్మికుడు వినోద్ కుమార్, ఆన్నూరు పంచాయతీ కృష్ణ సముద్రం గ్రామానికి చెందిన రాజేంద్ర, అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి జనసేన నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నియోజకవర్గ ఇన్చార్జి యుగంధర్ మృతదేహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో పార్టీ విజయానికి ఎనలేని కృషి చేశారని ఇతని సేవలు మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి వైసిపి యూత్ వింగ్ నేతగా సురా సురేష్



శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడిగా సూరా సురేష్ నియమితులయ్యారు. బియ్యపు మధుసూదన్ రెడ్డికి శ్రీకాళహస్తి నియోజకవర్గం వైసీపీ నాయకులకు కార్యకర్తలకు. యువతి యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సూర సురేష్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయం నన్ను శ్రీకాళహస్తి నియోజకవర్గం యూత్ వింగ్ అధ్యక్షులగా నియమించినందుకు సంతోషంగా ఉంది. వైస్సార్సీపీ అధినేత వైస్ జగన్మోహన్ రెడ్డికి నామీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినటువంటి శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినందుకు సంతోషం. వైస్సార్సీపీ అధినేత వైస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త బియ్యపు మధుసూధన్ రెడ్డిని శాసన సభ్యులుగా గెలిపించుకునే వరకు అహర్నిశలు నాస్థాయికి మించి కష్టపడి పనిచేస్తానని తెలియజేశారు.

## చిత్తూరులో " జయ సిల్క్స్ " షోరూం ప్రారంభం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** నగరం లోని ఎంఎస్ఆర్ సినిమా థియేటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన జయ సిల్క్స్ షోరూం ప్రారంభమైంది. ఆది వారం ఉదయం చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబు ముఖ్యఅతిథిగా హాజరై దుకాణంలోని పలు విభాగాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీకే బాబు మాట్లాడుతూ చిత్తూరు ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన వస్త్రాలను అందించేలా జయ సిల్క్స్ షోరూం ను ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. అనంతరం షో రూమ్ నిర్వాహకులు భాగ్యరాజ్, జయరాజ్ లను ఆయన అభినందించారు. షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ చిత్తూరు నగరం పరిసర ప్రాంతాలకు చెందిన కస్టమర్ల దృష్టిలో ఉంచుకొని వస్త్ర దుకాణాన్ని ఏర్పాటు చేశామన్నారు. దాదాపు 200 కిలోమీటర్ల పైగా దూరంలో ఉన్న బెంగళూరు, చెన్నైలాంటి మహానగరాలకు వెళ్లే పని లేకుండా చిత్తూరు నగరంలో ఐదు అంత స్తుల అత్యాధునిక భవనంలో పురుషులు, మహిళలు, చిన్నపిల్లలకు వేర్వేరుగా ఏర్పాటు చేసిన వస్త్రాలను కస్టమర్లకు అందుబాటులో ఉంచామన్నారు. కస్టమర్లు అందుబాటు ధరలోని నాణ్యత కలిగిన వస్త్రాలను కొనుగోలు చేసి తమను ఆదరించాలని నిర్వాహకులు భాగ్యరాజ్, జయరాజ్ కోరారు. కాగా ఈ కార్యక్రమంలో చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (చుడ) చైర్ పర్సన్ కటారి హేమలత, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తండ్రి, జిజేయం చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవులునాయుడుతో పాటు ఇతర ప్రముఖులు, అధిక సంఖ్యలో కస్టమర్లు పాల్గొన్నారు.

